ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital

File Copy
Department of Information and Public Relations, Hyd. A.P.

ఉదయం

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111980

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18 2-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 కాలమ్లు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టుకోటేషనులు, „ 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్ మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

వివాహములకు
చీరెలు, సూటింగులు
సరికొత్త డిజైన్లలో ఆకర్షణీయమైన రంగులలో వున్నాయి.
బుల్ చంద్ అండ్ కో.
ఆబిడ్ రోడ్, హైదరాబాద్, ఫోన్ : 41233
(Khan & Sons)

సంపుటి 8 : సంచిక 256 * సికిందరాబాద్ 24—6—1968 సోమవారం * 6 పేజీలు: 12 పైసలు

బీహార్ లో ఐక్యసంఘటన మంత్రివర్గానికి తిరిగి సంక్షోభం

అధికార పక్షానికి చెందిన పార్టీల "ఒత్తిడితో విసిగి" రాజీనామాకు ముఖ్యమంత్రి యోచిస్తున్న సూచన

పాట్నా, జూన్ 23 (పి. టి. ఐ)

ఐక్య సంఘటనలోని కొన్ని వర్గాల "ఒత్తిడి ఎత్తుగడలతో విసుగు చెంది" తాను రాజీనామా చేయాలనీ, రాష్ట్రపతి పాలన విధింపునకై గవర్నర్ కు సిఫార్సు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బోలాచంద్ శాస్త్రి యోచిస్తున్నట్టుగా ఆయనకు సన్నిహితులైనవారు తెలిపిన సమాచారం దృష్ట్యా బీహార్ మంత్రి వర్గానికి తిరిగి సంక్షోభం ఏర్పడినట్టుగా భావించవలసి వస్తున్నది.

కొన్ని కోర్టు కేసుల విచారణ మంద గంటలపేపు అనుయాయులతో సమాలోచనలు జరిపారు. కాగా పొద్దుపోయినాకూడా చర్చలు ముగియకపోటికి వాయిదా వేసుకొన్నారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. పి. సిన్హా, శ్రీ ఎస్. ఎస్. సిన్హా రాష్ట్ర రాజకీయ పరిణామాలపై నివేదించే నిమిత్తం కేంద్ర మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ను కలుసుకొన్నారు. వారు శాయకులున్ను శ్రీ రామ్ సుభాగ్ సింగ్ను కలుసుకొన్నారు.

గవర్నర్ తో ముఖ్యమంత్రి సమావేశం

ముఖ్యమంత్రి శ్రీ శాస్త్రి నేడు గవర్నర్ ను కలుసుకొన్నారు. వారి చర్చల వివరాలు తెలియలేదు. కాని మంత్రివర్గ భవిష్యత్తు గురించే వారు చర్చించి ఉంటారనేది నిస్సందేహం.

రామ్‌గఢ్ రాజా మరోపారి పార్టీ ఫిరాయింపునకు తలపెట్టేపక్షంలో రాజీనామా చేసి, రాష్ట్రపరిపాలన విధింపునకు గవర్నర్ కు సలహా ఇవ్వవలసి దిగా మాజీ కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ బి. ఎన్. ఝా శ్రీ శాస్త్రికి మాట్లాడినట్టు తెలుస్తున్నది.

బీహార్ కాంగ్రెస్ శాయకులమధ్య రాజీ

బీహార్ కాంగ్రెస్ ప్రత్యర్థి శాయకత్రయమైన శ్రీయుతులు కె. బి. సాహే, ఎమ్. పి. సిన్హా, శ్రీ యస్. యన్. సిన్హా మధ్య రాజీ కుదిరినట్టు అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

శ్రీ ఎమ్. పి. సిన్హా ముఖ్యమంత్రి కావడానికి శ్రీ ఎస్. ఎన్ సిన్హా అంగీకరించారనీ, శ్రీ శాస్త్రి మంత్రివర్గం కూలిపోయిన పిమ్మట కొత్తమంత్రి వర్గంలో స్థానమో, లేక పి. సి. సి. అధ్యక్షుడనో ఆయన ఎంచుకొంటారనీ అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు.

రామ్‌గఢ్ రాజావర్గం, కాంగ్రెస్ లోపలిదళ ఏకమై అవిశ్వాసతీర్మానం ద్వారా మంత్రివర్గాన్ని కూలద్రోయవచ్చు. ద్రవ్య వినియోగ బిల్లు పై ఈ నెల 28న జరిగే వోటింగ్ సమయం మంత్రివర్గపతనానికి దారి సుగమం అగునని నిరీక్షించుకొన్నట్టు ఆవర్గాలవారు పేర్కొంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ శాస్త్రి రాష్ట్రపతిపాలన కోరకున్నారన్న వార్తలపై వ్యాఖ్యానిస్తూ మేజారిటీ ఉన్నప్పుడే ఆయన అటువంటి సలహా ఇవ్వవచ్చు" అని రామ్‌గఢ్ రాజా వ్యాఖ్యానించారు.

"నా పార్టీ సభ్యులు మంత్రివర్గానికి మద్దతు ఉపసంహరించాలని అత్యంతంగా ఉన్నారు. దేనికీ ఇంకా నిర్ణయానికి రాలేదు" అని ఆయన అన్నారు.

పార్లమెంటు భవనం విస్తరణ

న్యూఢిల్లీ, జూన్ 23 (యు.ఎన్.ఐ)

లోక్ సభ సైతం అదనపు రూపాయల ఖర్చుతో పార్లమెంటు భవనం విస్తరణ పనులకు తుదిరూపం కల్పించారు.

భవన విస్తరణ పనులను అప్పటి తాత్కాలిక పార్లమెంటరీ ప్రతినిధి వ్యవహారాలకు గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ జగజ్జీవన్ రావు చేపట్టారు.

ఈ భవన నిర్మాణంలో ఉపయుక్తతకు ప్రాధాన్యం కలుగుతున్నది. మూడున్నర అడుగుల తదరువు అతుకుల స్థలంపై కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు.

ప్రస్తుతపు భవనం 15 ఎకరాల స్థలంలో ఆరున్నర ఎకరాల మేరపై మాత్రమే ఉన్నది.

మధ్యలో రెండు అంతస్తుల భవనం కాగా, చుట్టూ [illegible] అంతస్తుల [illegible] ఉన్నాయి.

కొత్త భవనంలో పార్టీ కార్యాలయాలకు కమిటీ సమావేశాల గదులకు సౌకర్యాలు ఉంటుంది. విశాలమైన కేంటీన్ ఉంటుంది.

ప్రతిపాదిత భవనంలో అంతస్తులలో పార్టీ సమావేశాల హాలు దానికి ఇరువైపుల మంత్రులకు వారి సిబ్బందికి గదులుంటాయి ప్రతిభా విశేషులకు వేరే గది ఉంటుంది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి అస్వస్థత

న్యూఢిల్లీ, జూన్ 23 (యుఎన్ఐ)

తీవ్రపురోటువల్ల అస్వస్థులైన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పునఃప్రవేశం పై ఊహాగానాలు

భోపాల్, జూన్ 23 (యుఎన్ఐ)

మధ్యప్రదేశ్ రాజకీయ పరిస్థితి రెండు వేలలక్షణం వలనే నేడుకూడా అయోమయస్థితిలోనే ఉన్నది.

ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ రాజీనామా చేయడానికి దూరంగా గడువుతున్న కొత్త కాంగ్రెస్ లో ఆయన పునఃప్రవేశపు వార్తలను గురించి ఊహాగానాలు తగ్గలేదు. వెలువెత్తుతున్నాయి. ఆయన అనుయాయులు మాత్రం మౌనం పాటిస్తున్నారు.

గతవారం 28న రాష్ట్రరాజధాని మండితన స్థలానికి వెళ్ళిన ముఖ్యమంత్రి ప్రస్తుతం "వైద్య పరీక్షల" ఢిల్లీలో ఉన్నారు.

మధ్యప్రదేశ్ విధాయకదళ్ కు శాయకత్వం వహిస్తున్న రాజమాత కూడా ఢిల్లీకి చేరుకొన్నారు మంత్రి వర్గాన్ని కొనసాగించే విషయమై నిర్దుష్ట ప్రకటన చేయవలసిందిగా ముఖ్యమంత్రిని ఆమె గట్టిగా కోరగలరని భావిస్తున్నారు.

కాంగ్రెస్ శాసన శాయకులలో ప్రత్యర్థి మంత్రి ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాతో శ్రీ గోవిందనారాయణ్ సింగ్ ఇటీవల సమావేశాలవల్ల కాంగ్రెస్ లో ఆయన పునఃప్రవేశం గురించి అనుమానాలు తలెత్తాయి.

ప్రబలంగా కాంగ్రెస్ లో తిరిగి చేరాలనే ఉద్దేశ్యంతోనే రాజీనామా కొనసాగిస్తున్నారు అంగుళూరు లో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కలుసుకున్నారని పి. సి. సి. కార్యదర్శి శ్రీ కృష్ణపాల్ సింగ్ తెలిపారు. వెల్లడించడం తో సంయుక్త దళ్ వర్గాలలో ఆందోళన కూడా సంశయాలు చెలరేగాయి.

సంయుక్త దళ్ నుంచి కొంతమంది ప్రతినిధులు వైదొలగిన పి ఎస్ పి, తిరిగి రాజకీయ మతలాలు ఆరంభించడంతో, కాంగ్రెస్ మద్దతుతో అధికారంలోకి రావాలని ఆ పార్టీ యత్నిస్తుందనవచ్చునే అనుమానానికి వైశాల్యం ఆస్కారం ఏర్పడింది.

అదిలాఉండగా భూమిశిస్తు రద్దుచేస్తూ అలై 12 తేదీలోగా అర్జీ పెన్న జారీ చేయకపోతే సంయుక్త దళ్ నుండి వైదొలగుతామని ఎస్. ఎస్. పి. పట్టుదలతో ఉన్నది.

ముఖ్యమంత్రి అనిశ్చితి ఫలితంగా తేలి పిమ్మటనే మంత్రి వర్గంలో చేరుతామని జనసంఘం ఎడగా ఉన్నది.

ముఖ్యమంత్రి ఇంత కాలం పైరీ హోదా కావడంతో ముఖ్యమైన నిర్ణయాలు అయితా చేయవలసి వచ్చినదని ఉన్నతాధికార వర్గాలవారు తెలిపారు.



ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ప్రారంభోత్సవం జరపనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ హాస్టల్ భవనాన్ని చిత్రంలో చూడవచ్చు.

వెనుకబడిన తరగతుల కమిషన్ నియామకం రాజ్యాంగ విరుద్ధం

రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదని ప్రగడ కోటయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన తరగతుల కమిషన్ ను ఏర్పాటుచేయడం రాజ్యాంగానికి అనుగుణంగా లేదని శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ఈ కమిషన్ కు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

ఈ కమిషన్ నియామకం రాజ్యాంగంలోని 340 (1) వ ఆర్టికల్ ను ఉల్లంఘించడమేనని. ఇటువంటి కమిషన్ను రాష్ట్రపతి మాత్రమే ఏర్పాటుచేయాలని ఈ ఆర్టికల్ చెబుతున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

"అంతేకాదు. రాష్ట్రపతి నియమించిన కాకా కాలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాదనటూగాని, సవరిస్తూగాని ఈ కమిషన్ ఏ సిఫార్సులు చేసినా అని చెప్పకుండా పోవడం అన్యాయమని కూడా శ్రీ కోటయ్య వివరించారు. అందువల్ల రాష్ట్రంలోని పిల్లర్గ ప్రజలకైనా సాంఘికంగా, విద్యావిషయికంగా వెనుకబడిన వారిగా భావించడానికి ప్రాతిపదికను కొత్తగా నిర్ణయించడానికిగాని, వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశీలించడానికిగాని, అతరగతుల జాబితాను కొత్తగా తయారుచేయడానికిగాని ఈ కమిషన్ కు వీలులేదని కూడా ఆయన వివరించారు.

"కాకా కాలేల్కర్ నివేదిక అందిన తరువాత, రాష్ట్రపతి ఏనాడో ఒక ఉత్తర్వు ద్వారా ఇటువంటి వెనుకబడిన తరగతులను నిర్ణయించి ఉండవలసింది. ఈ దశలో రాష్ట్రప్రభుత్వం ఏకపక్షంగా కమిషన్ ను నియమించవలసిన అవసరం లేదు" అని కూడా ఆయన పేర్కొన్నారు.

సాంఘికంగానూ, విద్యావిషయికంగానూ వెనుకబడిన తరగతులు" అన్న శబ్దాలున్నప్పటికీ ఆర్థికస్థితిగతులను పరిశీలించడానికి అవకాశ లేకుండా చేస్తున్నాయి. "అందువల్ల సాంఘికంగా, విద్యావిషయికంగా వెనుకబడిన తరగతులలో కొందరు ఆర్థికంగా పన్నులున్నా అతరగతుల ఇతరుల హక్కులను తగ్గించడానికి వీలులే"దని శ్రీ కోటయ్య స్పష్టం చేశారు

"అలాగే సాంఘికంగా, విద్యావిషయికంగా అభివృద్ధిచెందిన తరగతులలో కొందరు ఆర్థికంగా వీరవారు న్నా వెనుకబడిన తరగతుల సౌకర్యార్థం రాజ్యాంగం కల్పించిన రక్షణలు కావాలని ఆ తరగతులు కోరడానికి వీలులే"దని కూడా ఆయన వివరించారు.

1955 నాటి కమిషన్ నివేదికలో ఇచ్చిన జాబితాలోని వెనుకబడిన తరగతులు ఈ నాటికి సాంఘికంగా, విద్యావిషయికంగా మాత్రమేగాక, సాంప్రదాయికంగా, రాజకీయంగా కూడా వెనుకబడే ఉన్నాయని కూడా శ్రీ కోటయ్య వివరించారు.

నగరానికి నేడు మొరార్జీ ఆగమనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ రేపు నగరానికి వస్తున్నారు.

మధురై నుండి ప్రత్యేక విమానంలో రేపు ఉదయం 9-25 గంటలకు శ్రీ మొరార్జీ నగరానికి చేరుకొంటారు

ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన హాస్టల్ భవనానికి, జూనియర్ నిర్మించిన గృహాలకు ఆయన ప్రారంభోత్సవ జరుపుతారు.

మధ్యాహ్నం 3 గంటలకు జార్జోలో వర్గగల ప్రాంతీయ పరిశోధనాలయాన్ని ఆయన సందర్శిస్తారు

సాయంత్రం 5 గంటలకు విద్యుచ్ఛక్తి బోర్డు "విద్యుత్ భవనానికి" ఆయన ప్రారంభోత్సవం జరుపుతారు.

25వ తేదీ ఉదయం 7-20 గంటలకు ఆయన బెంగుళూరు కు బయలు దేరుతారు.

కేరళలో బియ్యం ధర తగ్గుదల

త్రివేండ్రం, జూన్ 23 (యు.ఎన్.ఐ)

కేరళలో బియ్యం రేషన్ షాపులనుండి 160 గ్రాములకు పెంచడంతో బియ్యం ధర కేజీకు 20 నుండి 30 పైసలవరకు తగ్గింది రేషన్ పెంచింపు షాపులనుండి అమ్మకాలు వచ్చినది.

నేపాల్ లో ప్రవేశానికి నాగా విద్రోహుల విఫలయత్నం

సైనికులకు గిరిజనుల సంపూర్ణ సహకారం

న్యూఢిల్లీ, జూన్ 23 (పి.టి.ఐ)

ఎంతగా ప్రయత్నించినప్పటికీ నేపాల్ లోని తిరాప్ జిల్లాలో నాగా విద్రోహులు అడుగుపెట్టలేకపోయారని అధికారికంగా తెలిసింది.

తిరాప్ లోని గిరిజనులకు కూడా నాగా విద్రోహులు తమకు సైపు తిప్పుతో లేకపోయారు.

నాగా రాష్ట్రానికి సరిహద్దులలోనే నేపాలు చెందిన తిరాప్ జిల్లా ఉన్నది. ఆ ప్రాంతంలో నా చోక్ నాగ్టేపీ అనే రెండు తెగల గిరిజనులు ఉన్నారు. పోరాట పటిమకల ఆ గిరిజనులు ప్రభుత్వానికి ఎంతో విశ్వాసపాత్రులని సైనిక ప్రతినిధి తెలిపారు.

పశ్చిమ నిలేరుల బృందం ఒకటి ఇటీవల నేపాల్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించి సైనికులను కలుసుకున్న సందర్భంలో సైనికులు సమాచారం తెలిసినది.

ఆ గిరిజనులు మన సైనికులకు ఎన్నో విశాల తోడ్పడుతున్నారు. నాగా విద్రోహులను వారు కాలు పెట్టనివ్వడ లేదు వారు కాలుపెడితే ఆ గిరిజనుల మధ్య నాగాలు విభేదాలు సృష్టించే ప్రయత్నం ఉన్నది.

గిరిజన నాయకులను తమవైపు తిప్పుకోడానికి [illegible] యత్నించారని, అయితే అది ఫలితం చేయలేదని అక్కడి ఒదులకున్నారని గిరిజనులే చెప్పారు.

ఆ రెండు తెగల గిరిజనులకూ నాయకులు ఉన్నారు, నాగా తెగకు చెందిన గిరిజనులు 19 వేలమంది వాంచో తెగకు చెందిన గిరిజనులు 28 వేల మంది ఉన్నారు.

నాగా తెగవారు కఠినమైన వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం హిందూ మత నాయకులు అక్కడకు వెళ్ళడం వల్ల ఆ సంప్రదాయాలే గిరిజనుల సంప్రదాయాలుగా మారాయి. అయితే వారి జీవన విధానంలో కానీ అహారపుటలవాట్లు కానీ మారలేదు.

నాగా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో కూడా [illegible] ప్రభుత్వం తీసుకున్నదని సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆ చర్యలవల్ల గిరిజనులు ఎంతో సంతృప్తి ప్రకటించారు. సైనికులకు సైనికేతర సైనికులకూ కూడా మారుమూల ప్రాంతాలకు వెళ్ళి గిరిజనులకు వైద్య సహకార్యంకలుగచేస్తున్నారు

ఫ్రెంచి ఎన్నికలు: డిగాల్ వర్గం విజయ పరంపర

పారిస్, జూన్ 23 (ఎ. ఎఫ్. పి.)

ప్రధాని జార్జిపాంపిడో ఫ్రెంచిపార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైనారు. పార్లమెంటు ఎన్నికల తొలిదశలోనే వేటి పోలింగ్ ఫలితాలు తెలుపడం ప్రాధాన్యమైనది

వ్యవసాయ మంత్రి ఎడ్గార్ ఫేరే కూడా ఎన్నికైనారు.

డిగాల్ ప్రభుత్వాన్ని బాధపుగా కూలిపోవడం తప్పిపోయినట్టే వ్యాఖ్యానించారు. కార్మికుల ఉద్యమం తీవ్రతరం కావడం

ప్రకటించిన ఫలితాలు:

గాలిస్టులు	—56
సెంటరిస్టులు	—1
ఇతర పార్టీలు	—1

దేశంలో కొన్ని నియోజకవర్గాలతో పోలింగ్ జరిగినది.

దేశవ్యాప్తంగా పేరు కర్పల కలుసుకున్నా పోలింగ్ ప్రారంభమయ్యేసరికి వోటర్లు పెద్దసంఖ్యలో వచ్చారు.

నేడు వోటు చేయవలసిన 280 మంది వోటర్లలో 10 మంది 15 శాతంవరకు మొదటి గంటలోనే వోటు చేశారు.

పోలింగ్ కేంద్రాలన్ని టపాకాయలతో బాగా పేర్పాటు చేశారు. శాంతి భద్రతల సమస్య లేదు జరగలేదు.

1967 నాటి ఎన్నికలకన్నా ఈసారి వోటర్ శాతం హెచ్చుగా ఉన్నది. మధ్యాహ్నానికి 30 శాతం వోటర్లు వోటు చేశారు.

అసెంబ్లీ పరిసరాల్లో నిషేధాజ్ఞల విధింపు

హైదరాబాద్, జూన్ 23

ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి, 29వ తేదీ అర్ధరాత్రి వరకు రాష్ట్రపతి అసెంబ్లీ భవనానికి వస్తూ మెలుగుతూ లోగా ఉన్న ప్రాంతాలలో ఎలుగురికి మించి గుంపుకూడ కూడదనీ, సభలు ఊరేగింపులు జరపరాదని నగర పోలీసు కమిషనరు నేడు నిషేధాజ్ఞలు జారీ చేశారు.

కేంద్రంపై కేరళ "జనతా దండెత్తు"

మంత్రి ఎంపి బాబా హెచ్చరిక

మైసూరు, జూన్ 23 (యు.ఎన్.ఐ)

ఆహార సంక్షోభాన్ని పరిష్కరించడం కూడా ప్రధానమన్న ఉద్దేశాన్ని కేంద్ర విధానాలవలన కేరళ ప్రజలు కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా "జనతాయుద్ధం" ప్రారంభిస్తారని కేరళ మంత్రి ఎంపి బాబా (అతివాద కమ్యూనిస్టు) పేర్కొన్నారు హెచ్చరించారు.

ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కేంద్రం కేరళపట్ల అవలంబిస్తున్న తీరు విధానం అవలంబిస్తున్నతీరు విమర్శించారు.

నగరంలో నీటిసరఫరా వ్యవస్థను పరుగుపరచడానికి త్వరలో ప్రత్యేకవిభాగం

అశోక్ నగర్ రిజర్వాయర్ ప్రారంభిస్తూ మంత్రి జె. వి. నరసింగరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

నగరంలోని నీటి సరఫరా వ్యవస్థను మార్చి, దానిని పటిష్టం చేయడానికి ఒక సమగ్ర పథకం రూపొందించడం గురించి పరిశీలించడానికై పబ్లిక్ వర్క్స్ శాఖలో త్వరలోనే ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పనున్నారు.

శాఖవారి ప్రధాన కార్యాలయంలో నగరంలో నీటిసరఫరా వ్యవస్థను దాదాపరకు మెరుగుపరచేవిధంగా ప్రభుత్వం సిద్ధంచేసినదని నేడిక్కడ పైవిషయం వెల్లడిస్తున్న సందర్భంగా భవనాలు, కమ్యూనికేషన్లశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు. మంజీరా నీటి సరఫరా ప్రాజెక్టు ప్రారంభం కూడా ఈ పథకాలలో భాగమేనని ఆయన చెప్పారు.

అశోక్ నగర్ లో 60వేల గ్యాలన్ల నీరు నిలువచేసే రిజర్వాయర్ కు ప్రారంభోత్సవంచేస్తూ, ప్రసుతసరఫరా వ్యవస్థ అదుపతలమందు జరాబాకు నీటిసరఫరా చేయడానికి మాత్రమే ఉద్దేశించినదని చెప్పారు. శాఖపరంగా పెరుగుతున్న జనాభా పెరుగుతున్న అవసరాలను సాధ్యమైనప్పుడలా కొత్త రిజర్వాయర్లు, సరఫరా పథకాల ద్వారా పబ్లిక్ వర్క్స్ శాఖ తీరుస్తూ వచ్చిందని ఆయన అన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి 180 లక్షల రూపాయలు ఖర్చయినాయి. అశోక్ నగర్ వంటి సంపన్న కుటుంబాలు ఉండేపేటలో నీటి సరఫరా ఒడుదుడుకులు లేకుండా జరగడానికి వీలుగా ఈ రిజర్వాయర్ ను నిర్మించారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలోని కొళాయిలలో నీరే ఉండకపోవడం తరచుగా వస్తున్న విమర్శలను ప్రసావిస్తూ, లభిస్తున్న నీటిని నిలువ చేయడానికి, అందరికీ సమానంగా నీరు సరఫరా చేయడానికి, నీటి సరఫరా దుర్వినియోగాన్ని అరికట్టడానికి తమశాఖ ప్రయత్నిస్తున్నదని శ్రీ నరసింగరావు చెప్పారు.

కొన్ని పత్రికలు, ముఖ్యంగా ఉర్దూ పత్రికలు నీటిసరఫరా అసంతృప్తికరంగా ఉన్నదని పెద్ద ప్రచారం చేశాయని. అందుకు కారణం అంతవరకు ఉచితంగాను, ఎట్టి నిర్బంధాలు లేకుండాను నీటి సరఫరాచేసిన ఫలితంగా పెరిగిన "స్వార్థమే"నని అయన అన్నారు.

నగరంలో 60 వేలకుపైగా కొళాయిలున్నాయని, వాటిలో 16వేల కొళాయిలకు మీటరేలేవని, మరో 900 మంది ఉచితంగా నీరు వాడుకొంటున్నారని ఆయన చెప్పారు

వినియోగమవుతున్న నీటిలో 40 శాతానికి ప్రజలు డబ్బుచెల్లించడం లేదని

(మిగతా 6వ పేజీలో)

రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతాలకు మరో కోటి రూపాయల సహాయం

కేంద్రానికి సిఫార్సు చేయనున్నట్టు ప్లానింగ్ కమిషన్ సలహాదారు సాతే ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

గడచిన రెండు సంవత్సరాలుగా, రాష్ట్రంలో, ముఖ్యంగా నిరంతరకరువు పీడిత ప్రాంతాలలో సకాలంలో వర్షాలు పడకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికీ, ప్లానింగ్ కమిషన్‌కు కూడా ఆందోళన కలిగిస్తున్నది.

కరువు పీడిత ప్రాంతాలలో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా పరిణమించగలదని, ప్లానింగ్ కమిషన్ వారు పరిస్థితిని పునః పరిశీలించవలసి వస్తుందని ప్లానింగ్ కమిషన్ కార్యక్రమాల సలహాదారు శ్రీ ఎస్.డి. సాతే నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేసారు.

ఆంధ్రప్రదేశ్‌లో మామూలుగా జూన్ నెలారంభంలోనే తొలకరిజల్లులు పడి తుండవలసింది. అక్కడక్కడా చెదురుగా జాలుగు చినుకులు పడటం తప్పించి ఇంతవరకూ వర్షాలే పడలేదని జిల్లాలనుండి వార్తలు వచ్చాయి.

రాష్ట్రంలో కరువుబాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకుగాను కేంద్రం ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయలు ఇచ్చినదని, ఇప్పుడు మరో కోటి రూపాయలు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరగలదని శ్రీ సాతే ప్రకటించారు. ఇప్పటికే రెండు కోట్ల రూపాయల మొత్తం అవసరం కాగలదని, వర్షాలు పడక పోతే పరిస్థితిని పునః పరిశీలించవలసి వస్తుందని ఆయన అన్నారు.

సహాయ కార్యక్రమాలకుగాను కేంద్రం ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయలు ఇచ్చినదని, ఇప్పుడు మరో కోటి రూపాయలకు ఇవ్వమన్నట్టు కూడా ఆయన ప్రకటించారు.

శ్రీ సాతే కొనసాగాలం క్రింద నిధుల వ్యయానికి కాయకత్వం వహిస్తూ రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.

కరువు బాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల అమలుగురించి రెవిన్యూ మంత్రి శ్రీ వి.వి. కృష్ణతో శ్రీ సాతే చర్చలు జరిపారు. రెండు జిల్లాలలో తప్పించి మిగిలిన ప్రాంతాలలో సంతృప్తికరంగా సహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్టు స్పష్టమైనదని శ్రీ సాతే చెప్పారు.

ఆంధ్రకేసరి జీవిత విశేషాలతో చలనచిత్రం

హైదరాబాద్ జూన్ 23

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవిత విశేషాలతో ఒక సంపూర్ణ చలనచిత్రాన్ని నిర్మించడానికి తలపెట్టారు. వివిధ సందర్భాలలో శ్రీ ప్రకాశం పంతులుగారితో తీసిన ఫోటోలు, చలనచిత్రాలు అనేకమంది వద్ద ఉండి ఉంటాయి. ముఖ్యంగా దేశోద్ధారక బాగేశ్వరరావు పంతులు, ఆమరజీవి పొట్టి శ్రీరాములుగారల నిర్యాణం సందర్భంలో చలనచిత్రాలు తీసి ఉంటారు. ఇప్పుడు నిర్మించదలచిన చలన చిత్రంలో చేర్చడానికి యీ ఫోటోలు, ఫిల్ములు, ఇంకా ఇతర సమాచారం అవసరమవుతాయి. కాబట్టి శ్రీ ప్రకాశం పంతులుగారి జీవితానికి సంబంధించిన ముఖ్య సమాచారాన్ని, వారి ఫోటోలు, చలనచిత్రాలను వారి అందజేయ గలిగి వారు వాటిని రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ది సంవత్సరాలకు 1968 ఆగస్టు మొదటి తేదీవరకే సంవత్సరం లేదా ఆయనను సంబంధించిన చలనచిత్రాలు 16 ఎం.ఎం. లేక 35ఎం.ఎం.లో ఉండవచ్చు. ఈ సంబంధ శాఖ కార్యాలయం హైదరాబాద్‌లో గాంధీ భవనమునకు ఎదురుగా ఉంది.

రాకెట్ కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, జూన్ 23

తూర్పు హైదరాబాద్ జాలూరాలోని ఇమారత్ కందకేంతలో జూన్ 24వ తేదీ ఉ.8 గంటలనుంచి సా. 4.30 గంటలవరకు రాకెట్ కాల్పుల అభ్యాసం జరుగుతుంది. లోయాల్, జాలాపూర్, మంతల్, పరారీనగర్, అల్కంచ, అంబర్నిథిగూడ సర్దుర్ గ్రామాలు సరిహద్దు రేఖపై ఉంటాయి.

రెవెన్యూశాఖ సలహా సంఘం ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్ జూన్ 23

వివిధచట్టాలకు సంబంధించి కాటిని అమలుజరిపే విషయంలో, రూపొందించే విషయంలో రెవెన్యూశాఖకు తత్సంబంధమైన అనుబంధ శాఖలకు-వాణిజ్య పన్నుల శాఖ మినహా-సలహాలను యిచ్చే విషయమై ఒక సంప్రతింపుల సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈవిధమైన సంప్రతింపుల సంఘం ఒకటి వాణిజ్య పన్నుల శాఖకు వున్నది. ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న ఈ రెవెన్యూ శాఖ సంప్రతింపుల సంఘానికి రెవెన్యూ పారవరపరాల శాఖ మంత్రి అధ్యక్షులుగా వుంటారు. రెవెన్యూశాఖ ప్రభుత్వ కార్యదర్శి సభ్యులుగా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ఈసంఘం సభ్యులుగా దీనివల్ల పేర్కొన్న వారిని ప్రభుత్వం నియమించనది.

శ్రీ గోపులచ్చన్న, ఎం. ఎల్. ఏ. శ్రీ చెదలవు పాలచెల్లి, ఎం. ఎల్. ఏ. శ్రీ దివి కొండయ్యచౌదరి, ఎం.ఎల్.సి. శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు, ఎం. ఎల్.ఏ. శ్రీ వై. వి. కృష్ణారావు, ఎం.ఎల్.సి. శ్రీ టి. హనిరెడ్డి, ఎం.ఎల్.ఏ. శ్రీ ఏ. మాధవరావు, ఎం.ఎల్.ఏ. శ్రీ కావిలాల గోపాల కృష్ణయ్య, ఎం.ఎల్.ఏ. శ్రీ కె రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.ఏ. శ్రీ అనెపాటి చెంగలరెడ్డి, ఎం.ఎల్.సి. శ్రీ వేముల కూర్మయ్య, ఎం.ఎల్.ఏ. శ్రీ గాదె వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఏ. శ్రీ అలూరి పరిసింగరావు ఎం.ఎల్.ఏ. శ్రీ అర్కి రాజా రామదేవరావు, ఎం. ఎల్. ఏ. శ్రీ గోగినేని సత్యనారాయణరావు, ఎం ఎల్.ఏ. శ్రీ పి.తోమ్ చక్రవర్తి ఎం.ఎల్.ఏ. శ్రీమతి సుమిత్రాబాయి ఎం ఎల్ ఏ. శ్రీ కె. లక్ష్మీనరసింహారావు, ఎం.ఎల్.ఏ. శ్రీ పి. నర్సారెడ్డి ఎం ఎల్.ఏ. శ్రీ ఎం. వి. రాజారావు ఎం.ఎల్.ఏ. శ్రీ చోడి మల్లిఖార్జున, ఎం.ఎల్.ఏ

నిస్వార్థసేవ గురించి లయన్స్ క్లబ్ చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

మానవజాతికి స్వాగతార్హమైన నిస్వార్థ సేవ, లక్ష్యం గాగలలయన్ క్లబ్ గురించి పెర్సీహోటల్‌లో జూన్ 19వ హైదరాబాద్ లయన్స్ క్లబ్ (బార్) అధ్యక్షుడు బాలకృష్ణ చర్చాగోష్ఠి జరిగింది. లయన్స్ క్లబ్ పక్కన పిల్లలు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవపాఠాన్ని గురించి తమ పిలలు చెప్పడం చలించదగినదని సంతోషంగా కరతాళధ్వనులు చేశారు. పిల్లలు పాటలు పద్యాలు కూడా చదివి పెద్దలను అనందింపజేశారు. చివరకు ఫిలిమ్ షో జరిగింది.

సమష్టిగా విద్రోహ చర్యలు జరపడానికి మిజో, కూకీ ముఠాల మంతనాలు

ఇంఫాల్, జూన్ 23 (పి.టి.ఐ)

పర్వతాలలో సమష్టిగా విధ్వంసక చర్యలు పాల్గొనే అవకాశాలపై "కూకీ", "మిజో" తిరుగుబాటుదారులు ఆలోచనలు చేస్తున్నట్టు ఇక్కడ తెలియవచ్చినది.

"కూకీ", "మిజో" ప్రతినిధుల సమావేశం ఇంఫాల్ కామెంగ్లా గోడ్ రోడ్డులోని బాప్టిస్టు అనే చోటికి సమీప ప్రాంతంలో జరిగినట్టు వార్తలు వచ్చాయి.

వాగా విద్రోహుల ప్రతినిధులుకూడా పరిశీలకులు. వారు వాళ్లో వోజ్రైన ఈ చర్చలలో కూకీ తిరుగుబాటు వర్గానికి చెందిన "డివ్యూటీ కమిషనరు"వచ్చి చెప్పుకుంటున్న కాంగ్రా, మిజో తిరుగుబాటువర్గం నాయకుడు "మేజర్" డెమ్‌ఖోసీ పాల్గొన్నారట.

కాబట్టి రోజాలక్రితం పాకాలో పర్వత ప్రాంతంలోని తోన్నా అనే చోట మర్పణకు తలపడిన కూకీ, మిజో తిరుగుబాటుదారులు నలుగురిని మణిపూర్ రైఫిల్స్ జట్టు నిర్బంధించారు. తిరుగుబాటు వార్త ముఠా మణిపూర్ రైఫిల్స్ జట్టుపై అటోమాటిక్ ఆయుధాలతో జరిపేయగా మణిపూర్ రైఫిల్స్ బృందం ఎదురు కాల్పులు జరిపారు.

జూన్ 16వ తేదీన సెక్యూరిటీదళాలు ఒక అజ్ఞాత స్థానాన్ని కేంద్రంపై దాడి చేసి పెక్కు ఆయుధాలను, రేడియోలను మందులను స్వాధీనపరచుకొన్నారు. ఈ సందర్భంగా నలుగురు కాగా విద్రోహులను అరెస్టు చేసారు.

చాదర్ఘాట్ వంతెనపై రాకపోకల ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 23

ప్రజల సౌకర్యం, భద్రతల దృష్ట్యా కాకపోకలను క్రమబద్ధంచేసే నిమిత్తం చాదర్ఘాట్ వంతెనపై, రద్దీ ఎక్కువగా వుండే వేళలో అంటే ఉదయం 8 నుంచి 11 గంటలవరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటలవరకు లారీలు నడవడాన్ని నిషేధించినట్లు హైదరాబాదు పోలీసు కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. ఈ వేళల్లో లారీలు తదితర భారీ వాహనాలు అంబర్‌పేట, మూసారాంబాగ్ కాజ్‌వే మార్గంగా వెళ్ళవలసి వుంటుంది. ఈ ఏర్పాటు తక్షణమే అమల్లోకి వస్తుంది.

ఖైరతాబాదు రోడ్డు

ఖైరతాబాదు రోడ్డుపై కేవలం ట్రాఫిక్ బ్లాండ్ నుంచి రవీంద్రభారతి ట్రాఫిక్ బ్లాండ్ వరకు ఉదయం 8 గంటలు 11 గంటల మధ్య, తిరిగి సాయంత్రం 4 గంటలు 7గంటల మధ్య ఎద్దులబండ్ల ప్రవేశించడం పై గల నిషేధాన్ని ఇప్పుడు ఎత్తివేయ నట్లేనట్టు ట్రాఫిక్ బ్లాండ్ వరకు తొలగించినట్టు పోలీసు కమిషనరు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. ఇది తక్షణమే అమలులోకి వస్తుంది. అయితే పై సమయాలలో రవీంద్రభారతినుంచి ఎంపాయిమెంట్ ఎక్స్ఛేంజి వరకు, సికింద్రాబాదు మార్గంగా లక్డీకాపూల్ మండలి కి. కార్యాలయంవరకు ఎద్దులబండ్ల రాకపోకలపై గల నిషేధం యథాప్రకారం కొనసాగుతుంది.

పోవలసినగూడరోడ్డులో బెల్లంపాకు ఎదురుగాగల ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు మాతృకార్యవర్గానికి రేపు హైదరాబాదు లో జరగనున్న ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం చేసారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి అధికసంఖ్యలో విచ్చేసిన అతిథులలో బెల్లాపిస్తా కాసిరోడ్డు చివర శ్రీ పద్మాలాల్ పెట్టి గృహ వరకుగల రోడ్డు మార్గం సమస్యాత్మకంగా ఉంటుంది. కాబట్టి యీ మార్గంగుండా కారులో వెళ్ళే అభ్యాగతులు లేని వస్తకులు ఆరోజు సాయంత్రం 5 గంటలు 7-30 గంటల మధ్య యీ దారికి బదులుగా కాకీఖవర్ మార్గంగా వెళ్ళవలసిందిగా కోరడమవుతున్నది. ట్రాఫిక్ పోలీసులతో సహకరి చవలసి దిగా ప్రజలకు విజ్ఞప్తి.

ప్రజలసౌకర్యం, భద్రతదృష్ట్యా కాకపోకలను మరింత క్రమబద్ధంచేసేనిమిత్తం పద్మనాభనగర్ రోడ్డుపై సంజీవరెడ్డినగర్ కాసిరోడ్డునుంచి పంజాగుట్ట వరకు ఎద్దులబండ్ల ప్రవేశించడాన్ని నిషేధించినట్టు హైదరాబాదుపోలీసుకమిషనరు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. ఉదయం 9 గంటలనుంచి 10-30గంటలవరకు. తిరిగి సాయంత్రం 4-30 గంటలను చి 6 గంటల వరకు ఈ నిషేధం అమల్లోవుంటుంది. ఇదితక్షణమే అమలులోకి వస్తుంది.

కార్మికసంఘాలనమోదు

హైదరాబాద్, జూన్ 23

దిగువ పేర్కొన్న కార్మిక సంఘాలను కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేశారు -

తెలాంగాణ పట్టణ అంబులేటరీ వర్తకుల సంఘం, మెదక్‌జిల్లా హనీహాబాద్ గుమాస్తా సంఘం, ఆంధ్రప్రదేశ్ ఐ ఎల్ టి. డి. సమాఖ్య కరీంనగర్ వర్తకుల సంఘం, కాజీపేట్-2,

సైనికాధికారులకు శిక్షణ కళాశాలలో వీడ్కోలు విన్యాసం

న్యూఢిల్లీ, జూన్ 23

సైనికాధికారులకు శిక్షణ ఇస్తుండుకు ఇక్కడ ఉన్న కాకాలాలో, పార్టీ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలకు ఎన్నిక అయిన వారికి తర్ఫీదిస్తుండుకు ఉద్దేశించిన అయిదవ కోర్సులో శిక్షణ ముగించుకున్నవారు నిన్న వీడ్కోలు విన్యాసం జరిపారు. వర్షమ మండలం ప్రధాన దళపతి లెఫ్ట్ జెంట్ జనరల్ హార్ బక్స్ సింగ్, విన్యాసం తిలకించి సందడ స్వీకరించారు. సైన్యంలో ఆఫీసర్లుగా చేరినవారికి అధికార చిహ్నాలను అందజేశారు. శిక్షణకాలంలో విశేష ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ లెఫ్ట్ జెంట్ జనరల్ హార్ బక్స్ సింగ్ సైన్యంలో అధికారులుగా ఉన్నవారు దేశభక్తి, గౌరవ ప్రతిష్ఠలు, శ్రేయస్సు పట్ల అత్యధికశ్రద్ధ కనబరచాలనీ, అతర్జాతీయ తమ క్రీడ వారికేసి నిబంధించి యోగక్షేమాలు సంగతి గమనించాలనీ తమ క్రీడ వారికేసి నిబంధించి యోగక్షేమాలు సంగతి గమనించాలనీ, అతర్జాతీయ సమస్యలు యోధులకు భద్రత అన్నవి విట్ట చివరకు కావలసి ఉంటుందనీ హెచ్చరించారు.

సైన్యంలో సాంకేతిక సంబంధం లేని విభాగాలలో పార్టీ సర్వీస్ కమిషన్ హోదాగల అధికారులకు శిక్షణ ఇవ్వడానికై పాఠశాల ఏర్పాటయింది.

సరిహద్దు ప్రాంతాలలో ప్రచార విషయాల పరిశీలక బృందం

న్యూఢిల్లీ, జూన్ 22

జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలలో ప్రచార విషయాలకు సంబంధించిన అవసరాలేమిటో నిర్ణయించేటానికి గాను సరిహద్దు ప్రాంతాలలో ప్రచార విషయాల పరిశీలక బృందం నిన్న జమ్మూ-కాశ్మీర్ వెళ్లింది

ఈ బృందం రెండు జట్టుగా విడిపోయింది. వీటిలో ఒక జట్టు జమ్మూ ప్రాంతంలోను రెండవజట్టు లడక్ ప్రాంతంలోను పరిస్థితులను పరిశీలిస్తుంది

లడక్‌ను సందర్శించే జట్టుకు ఈ పరిశీలక బృందం అధ్యక్షులు, రేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని శతపథి నాయకత్వం వహిస్తారు పూర్తయిన తర్వాత ఈ రెండు జట్లు శ్రీనగర్‌లో తిరిగి కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వంతోనూ, ఇతరులతోనూ చర్చలు జరుపుతాయి.

సరిహద్దు ప్రాంతాలలో ప్రచార విషయాలకు సంబంధించిన ప్రత్యేక అవసరాల విషయమై తగు సిఫార్సులు చేయటానికి రేడియో, సమాచార మంత్రిత్వశాఖ గడచిన సంవత్సరం నవంబరు నెలలో ఈబృందాన్ని యేర్పాటు చేసింది. ఈనేడు ఏప్రిల్ నెలలో ఈ బృందాన్ని రేడియో సమాచారశాఖ ఉపమంత్రి అధ్యక్షులుగా గల పునర్నిర్మించారు.

ఈ బృందంలో అధ్యక్షులుకాకుండా ఇప్పుడు పదిహేనుమంది సభ్యులున్నారు క్షేత్ర ప్రచారాలకు డైరెక్టర్ ఈ బృందంలో సభ్యుడు. తయనగ దీనికి కార్యదర్శిగా కూడా పని చేస్తారు.

అప్పటికప్పుడే ఈబృందం మణిపూర్ త్రిపుర ప్రాంతాలలో పర్యటించింది ఈయెడు నవంబరు నాటికి ఇదివరకు నివేదికను సమర్పించగలదనిఅనుకుంటున్నారు

పంచాంగం

సోమవారం, జూన్ 24

స్వస్తి శ్రీ శాంధ్రమాన కీలకనామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ చతుర్దశి రాత్రి గం. 1-57 నిం॥ వరకు. తదుపరి అమావాస్య రోహిణి సాయంత్రం గం. 4-48 నిం॥ వరకు. తర్వాత మృగశిర వర్జ్య. ఉదయం గం. 7. 44 నిం॥ మరల గం 9-32 నిం॥ వరకు. మరల రాత్రి గం. 10-56 నిం॥ నుండి గం 12-48 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారములు ప్రారంభము మా స్నేహితులపేరకూ, గృహనిర్మాణాదులకు ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ కీడారంగ సంబంధ విషయములకూ, బంధుమిత్రులతో సహపోరాట చేతకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాటక చలనచిత్రరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్నేహితులకూ, బహిరంగ పత్రికలకూ శుభము కాదు.

వ్యాపారరంగంలో వేడి బంగారములు శుభకరము. పేరుయశాలదక్కుతుంది. మా శెలు, మాసోకటలు, వస్త్రాలు, జనవిచార ధర తగ్గుతుంది.

జూలై 20న మలేసియా ప్రధాని ఢిల్లీ రాక

ప్రధాని ఇందిరా గాంధీతో చర్చలు జరిపేసూచన

కౌలాలంపూర్, జూన్ 23 (పి.టి.ఐ)

మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ లండన్‌కు డి అధికార పర్యటన నిమిత్తం భార్యాసమేతుడై వెడుతూ ఒక రోజు ఢిల్లీలోఆగిన సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరపడం సంభవం.

లండన్‌లో ఉండగా కామన్వెల్త్ వ్యవహారాలను గురించి, ముఖ్యంగా రొడీషియా సమస్యగురించి బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌తో జరిగిన చర్చల వివరాలను శ్రీ రహమాన్ శ్రీమతి ఇందిరాగాంధీకి తెలియజేస్తారు.

గతవేళ ప్రధాని ఇందిరాగాంధీ మలేసియా ప్రధానితో జరిపిన చర్చలను ఇప్పుడు కొనసాగిస్తారు.

భార్యాసమేతుడై వెడుతూ తుంకు అబుల్ రహమాన్ ఢిల్లీలోగాని, కలకత్తాలోగాని మరొక రోజు గడపవచ్చు.

పొదుపు ఉద్యమం ప్రోత్సాహానికిపోస్టాఫీసు క్లర్కులకు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 23

పొదుపుకు ప్రోత్సహించడానికి తీసుకొంటున్న వివిధ చర్యలకు గురించి జాతీయ పొదుపు ఉద్యమ కమిషనర్ శ్రీ ఎస్.పి. జైన్ పైవిధంగాఅన్నారు.

పొదుపు మొత్తాలు ఎక్కువగా చేకూరేలా పోస్టాఫీసు కౌంటర్ క్లర్కులకు బహుమతులు ప్రదానం చేయడం మొదలైనవి తలపెట్టనున్న చర్యలు. ఈ విషయంలో త్వరలో నిర్ణయం గైకొంటారు.

రాష్ట్రానికి రూ కోట్లు లక్ష్య నిర్ణయించారు. గత సంవత్సరం లక్ష్యం 9 కోట్లు కాగా 1.72కోట్ల రూపాయలు చేకూరించారు. చేకూరడ ఇంత తక్కువగా ఉండడానికి కారణం ప్రచారం సరిగా లేకపోవడమని ఈసారి పొదుపు ఉద్యమ సహకార పాఠశాల పోస్టుమాస్టర్లకు వివరిగా అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అణ్వస్త్రాలులేని దేశాల సమావేశంలో ఇండియా పాల్గొంటుందని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 23 (పి.టి.ఐ)

ఆగస్టు నెల మూడవ వారంలో అణ్వస్త్రాలు సమితి అధ్యక్షతన జరగనున్న అణ్వస్త్రేతర రాజ్యాల సమావేశంలో ఇండియా పాల్గొనగలదని నిన్న ఇక్కడి అధికారికంగా తెలియవచ్చింది

1966 నవంబరులో అణ్వస్త్ర రాజ్యాల సమితి అనరల్ అసెంబ్లీ కామించిన ఒక తీర్మానం మేరకు ఈ సమావేశం ఏర్పాటయింది.

అణ్వస్త్రాలు లేని దేశాలపై అణ్వస్త్రాలతో దాడులు జరవలేమని అణ్వస్త్రాలు కలిగిన రాజ్యాలను పాకిస్తాన్ ప్రతిపాదించినది. అణ్వస్త్రాలు లేని దేశాల రక్షణ సమస్యలను గురించి, తమలో పరస్పర సహకార ద్వారా అణ్వస్త్రాల వ్యాప్తిని ఎలా నిరోధించగలమన్న విషయం గురించి సమావేశం పరిశీలిస్తుంది

పాకిస్తాన్ తీర్మానానికి ఇండియా వ్యతిరేకంగా వోటు నివ్వనప్పటికీ, సమావేశంలో పాల్గొనకూడదన్న అభిప్రాయం ఇండియాకు ఎప్పుడూ లేదనీ, సమితికి సమితి ఏర్పాటుచేసే సమావేశాలకు ఇండియా ఎప్పుడూ హాజరు అవుతూనే ఉన్నదనీ అధికార ప్రతినిధి ఒకరు వివరించారు.

ఇండియాను దృష్టిలో పెట్టుకొని పాకిస్తాన్ తన తీర్మానాన్ని రూపొందించుకోవడం జరిగినదన్నంతకేవలం కారణం వల్ల మాత్రమే మన దేశం ఆ తీర్మానాన్ని వ్యతిరేకించడం జరిగినదని అధికార ప్రతినిధి వివరించారు. పాకిస్తాన్ మొదటరూపొందించినతీర్మానంలో "అరవ అణ్వస్త్ర రాజ్యావరణ అనుకూలాలు" అంటూ ప్రస్తావన ఉన్నాయి. ఇవి ఇండియాను దృష్టిలో పెట్టుకొని పాకిస్తాన్ వాడిన మాటలు.

తీర్మానంలో మొదట ఎలా ప్రాసినప్పటికీ వోటింగ్ సమయానికి పాకిస్తాన్ కూలా మార్పులకు అంగీకరించింది

ఇప్పుడు కనిపిస్తున్న సూచనల ప్రకారం అణ్వస్త్రాలు కలిగిన దేశాలుకూడా ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నది ఇలా పాల్గొనే అణ్వస్త్ర రాజ్యాలకు వోటింగ్ హక్కు మాత్రంఉండదు.

అణ్వస్త్రాలు లేనిదేశాలపై అణ్వస్త్రాలతో దాడులు జరవలేమని అణ్వస్త్రాలు కలిగిన రాజ్యాలను పాకిస్తాన్ ప్రతిపాదించాలో ఈసమావేశం పరిశీలిస్తుంది. అనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానంలో అణ్వస్త్ర రాజ్యాల హామీ ప్రస్తావన లేదు.

సామగ్రి సత్వర రవాణాకు ఏర్పాట్లు

సికింద్రాబాద్, జూన్ 23

వ్యాపారవర్గాల ప్రత్యేక అభ్యర్థనలను పురస్కరించుకొని పాలిమారీ-మట్టెగూడెం మధ్యలోను హైదరాబాద్ సికింద్రాబాద్ జాల్నా వాడి బందర్ల మధ్య పామర్రు రేవాడా సమయాన్ని తగ్గించేటందుకుగాను మధ్య రైల్వే స్టేషన్ ట్రాన్సిట్ సర్వీసును ప్రవేశపెట్టింది. ఇదివరకు విజయవాడ-పాలిమారీ పోలాపూర్ పాల్వంచోటార్సనీ, హైదరాబాద్-వాడిబందర్, సికింద్రాబాద్ న్యూఢిల్లీ, విజయవాడ-పాల్వంచోటార్సనీ వాడి బందర్-హైదరాబాద్ బల్లార్షా మార్-హైదరాబాద్ అమృతసర్-హైదరాబాద్ న్యూఢిల్లీ హైదరాబాద్ పాలిమారీ-విజయవాడ సాల్వంచోటార్సనీ-విజయవాడల మధ్య నడుస్తున్న యీ ట్రాన్సిట్ కూపేలకు అదనంగా యీ సర్వీసులను ప్రవేశపెట్టారు. ఈసర్వీసులను తరువాతలో పొడిగించడంవలన, విజయవాడ దివిసీమనుండి బయటికి యీ సర్వీసులో పంపిన వేగన్లలో 96శాతం, సికింద్రాబాద్ విజన్ నుండి పంపిన వేగన్లలో 75 శాతం నిర్ణీతసమయంలో అవసరమైన స్థానాలకు బట్వాడా జరిగినట్లు తేలింది.

ఇప్పుడు రోజుకు సికింద్రాబాద్-పాలిమారీ ప్రయాణం, విజయవాడ ఢిల్లీ, వాడిబందర్-విజయవాడలమధ్యకూడా ట్రాన్సిట్ సర్వీసును ప్రవేశపెట్టేటందుకు యీ రైల్వే ఆలోచిస్తోంది.

కేంద్ర ఉపమంత్రి హైద్రాబాదు రాక

హైదరాబాద్, జూన్ 23

కేంద్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ కె. ఎస్. రామస్వామి జూన్ 24వ తేదీన ఉదయం 9-25 గంటలకు ప్రత్యేక విమానంలో హైద్రాబాదు వచ్చి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు నగరం నుంచి తిరుగు వెళ్లారు. నగరంలో ఆయన లేక్ వ్యూ అతిథిగృహంలో బసచేస్తారు.

వ్యవసాయాభివృద్ధి పథకాలకు సమితి సంస్థ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, జూన్ 23 (పిటిఐ)

రేడియోలో వ్యవసాయ కార్యక్రమాల ప్రసారానికి సంబంధించి దేశవ్యాప్తంగా విశాలాలను ఏర్పాటుచేయడానికీ, వ్యవసాయదారుల శిక్షణా శిబిరాలు నెలకొల్పడానికీగాను కేంద్రం ఆర్థికసహాయం అమలు జరిగే పథకానికి సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు నిమిత్తం ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల కేంద్రం మనకు ఒక లక్షా 86వేల డాలర్ల సహాయం అందించనున్నది

ఆరేళ్ల కాలపరిధి పైచిలుకు వేయడానికి సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని వ్యవసాయదారులకు అందించే కేంద్రాలు 1967లో ప్రారంభమైనవి. ఆరేళ్లలో పీ జిల్లాలలో అమలు పరచారు. సంవత్సరానికి 25 జిల్లాల చొప్పున అమలుపరుస్తూ 1971న సంవత్సరానికలా మొత్తం 16 జిల్లాలలో 100 జిల్లాలకు ఆ కార్యక్రమాన్ని వ్యాపింపజేయాలని సంకల్పించారు.

వ్యవసాయదారుల శిక్షణా కేంద్రాలకూ ఆకాశవాణి కార్యక్రమాలకూగాను ప్రభుత్వం చెప్పించే నిధులకు ఆ సమితి సహాయం తోడ్పాటుగా ఉంటుంది

1969 సంవత్సరంలో సమితి సంస్థ గణనీయమైన మొత్తంలో సహాయం అందజేసి దానిని వినియోగించుకోలేని స్థితి కావడానికిగాను ప్రాథమిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఆ పథకం క్రింద కొంత మంది వివరులనుకూడా సమితి సంస్థ పంపిస్తుంది.

ఆ ప్రాథమిక ఏర్పాట్ల నిర్వహణకు వలసిన కొన్ని సౌకర్యాలను సమకూర్చడంతో పాటు వలసిన సిబ్బంది కూడా ప్రభుత్వం సమకూరుస్తుంది.

మద్రాస్‌లో భూగర్భ జలాల అన్వేషణ పథకం ద్వితీయ దశ కార్యక్రమ నిర్వహణకై 7లక్షల 7వేల 900 డాలర్ల మేర సమితి సంస్థ కేటాయించింది. ఆ కార్యక్రమంక్రింద భారత ప్రభుత్వం 6 లక్షల 12 వేల డాలర్లు మేర చెల్లిస్తుంది.

రియోడి జెనీరోలో విద్యార్థులు, పోలీసుల సంఘర్షణలు

ఐదుగురి మృతి, 150 మందికి గాయాలు

రియోడిజెనీరో, జూన్ 23 కాయిటరీ

రియోడిజెనీరోలోని ఒ మెరికన్ కాయకార కార్యాలయంవద్ద ప్రదర్శిత విద్యార్థులు పోలీసుల మధ్య సంఘర్షణలో ఐదుగురు మరణించారు. మరి 150 మంది గాయపడ్డారు.

కాన్పువాయుమేఘావృతమైన వీధులలో గత కొంత తరబడి విద్యార్థులు పోలీసులతో పోరాడారు.

హిందీఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని విజ్ఞప్తి

ఉపప్రధానికి తమిళనాడు సిబ్బంది మెమొరాండం

రాజమహేంద్రవరం, జూన్ 23 (యు.ఎన్.ఐ)

మద్రాసు ప్రభుత్వం అనుసరిస్తున్న ద్విభాషా విధానం పలితంగా ఉపాధి కోల్పోయిన హిందీ ఉపాధ్యాయులకు ఉద్యోగాలు చూపించేటట్టు కాన్ఫెడరేషన్ నచ్చజెప్పాలని తమిళనాడు హిందీ ఉపాధ్యాయుల సంఘం ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి విజ్ఞప్తి చేసినది.

ఎందరో ఉపాధ్యాయులు కొన్ని సంవత్సరాలుగా హిందీ బోధిస్తూఉన్నారని, మద్రాసు ప్రభుత్వం ఆకస్మికంగా ప్రవేశపెట్టిన ద్విభాషా విధానం వల్ల వారాలు, దీని ఉద్యోగాలుపోయి, ఎక్కువ కుటుంబాలు కష్టాలపాలు కావలసివస్తున్నదని ఉపాధ్యాయుల సంఘం శ్రీ మొరార్జీకి సమర్పించిన ఒక మెమొరాండంలో తెలియజేసినది.

దురుద్దేశ్యంతోనే తిమ్మారెడ్డి వ్యతిరేక ప్రచారం

మంత్రి రామలింగరాజు ఆరోపణ

కాకినాడ జూన్ 23 (పి. టి. ఐ)

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారం దురుద్దేశ్యంతోనే జరిగినదనీ దళారీ వ్యాపారులు కాకుండా రైతులు ఆయనకు మద్దతు పలుకుతున్నారనీ రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు అన్నారు.

బుధవారంనాడు ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన చెప్పినట్టు పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి ఆయన విలేకరులసమావేశానికి పోకపోతే విలేకరులు అడిగిన తరువాతకూడ

మద్రాస్ పారిశ్రామిక రంగంలో అశాంతి

ప్రభుత్వ విధానం కార్మికులకు అనుకూలం కావడం కూడా కారణమని పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 23 (పి.టి.ఐ.)

గత ఎనిమిది నెలలుగా మద్రాసు రాష్ట్రంలో పారిశ్రామిక సంబంధాలు తీగజారాయని దక్షిణరాష్ట్రాల కార్మిక వ్యవహారాల జాతీయ కమిషన్ అధ్యయన బృందం తన నివేదికలో తెలిపింది.

పారిశ్రామిక సంబంధాలు అదింగా తెలిసిపోవడానికి కొంతవరకూ కారణమైన ప్రభుత్వవిధానం అని ఆనివేదికలో ఉటంకించి విధంగా పేర్కొన్నారు.

పారిశ్రామిక సంస్థలనిర్వహణాధికారాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలను పోలీసులు విరోధించకపోవడం, కార్మిక వివాదాలలో మధ్యవర్తులు జోక్యం చేసుకోవడం. రాజీలకు సంబంధించిన సమస్యలపై సత్వర చర్యకై కొనకపోవడం, ఉద్యోగులు బహిరంగ అయిన వందల్యాలలో అశాంతిని సృష్టించిన ఉదాహరణలను పరిశీలించడం కార్మిక పునర్నియామకానికి మధ్యలు ఒత్తిడి చేయడం, క్రమశిక్షణను ఉల్లంఘించిన కార్మికులను బహిరంగ అయినదని మాచించడం, బహిరంగ అయిన విధి చదవడంవల్ల పత్రికలు రాయడం అభివ్యక్తిని ప్రభుత్వం నిర్వహించడం, శాంతి నెలకొల్పడం ఎంతో కాలం క్రిందటే పరిష్కారమైన సమస్యలను తిరగదోడడం, క్రమశిక్షణా నియమావళిని ఉల్లంఘించి కార్మిక సంఘాలకు ప్రభుత్వం మద్దతునివ్వడం శ్రీ ఎస్. ఎస్. భటే నాయక్ నాయకత్వం ఆధ్వర్యంలో యాజమాన్య వర్గాల ప్రతినిధులు, నిపుణులు ప్రతినిధులూకూడా ఉన్నారు.

ఒక సందర్భంలో పని వేళల తరువాత ఒక ఫ్యాక్టరీని కార్మికులు అక్రమంగా ఆక్రమించుకొన్నట్టు ఆ బృందం తన నివేదికలో తెలిపింది. అకార్మికులపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదనికూడా అభ్యంతరం తెలిపింది. ఫ్యాక్టరీఆక్రమించిన కార్మికులను అక్కడినుండి వెళ్లిపోయేటట్టు పోలీసులు నిరాకరించారు. అటువంటి సంఘటనపై ఒకరంపెని హైకోర్టుకు కూడా వెళ్ళినదని ఆబృందం తెలిపినది పని వేళల తరువాత ఫ్యాక్టరీను డి వెళ్ళడానికి నిరాకరించి కార్మికులు అక్కడే ఆక్రమించుకునిన పోలీసులను పంపివేయవలసిన బాధ్యత పోలీసులపై ఉన్నదని హైకోర్టు తీర్పుచెప్పినది. ఆ తరువాత ఆ ఫ్యాక్టరీనుండి కార్మికులను పంపివేశారు. ఆ తరువాత కొన్ని రోజులకు ఫ్యాక్టరీపై దాడిజరిగినదని ఆదాడిలో ఆస్తినష్టమండమేళాక నిర్వహణా విభాగ నిర్వహణకి వారికూడా దాడి గావించినదనీ ఆతరువాత ఆ ఫ్యాక్టరీ మూతపడినదని అధ్యయన బృందం తన నివేదికలో పేర్కొన్నది.

కేరళ

కేరళలో పారిశ్రామిక సంబంధాలు సంతృప్తికరంగా ఉన్నాయనిన బృందం తెలిపింది యాజమాన్యవర్గాలకు కార్మికులకుమధ్య ముఖాముఖిచర్చలు జరగనప్పుడు మాత్రమే కార్మికవ్యవహారాల శాఖకోర్కెలుకుంటు ది. కేరళలోపారిశ్రామిక అశాంతికిఆహారసమస్యకూడాఒక కారణం తోటు పరిశ్రమలో ఇటీవల అశాంతి నెలకొనడ వల్ల యజమానులు ముఖ్యంగా విదేశీయులు ఆదేశాలు చేదుతున్నారని ఆబృందం తన నివేదికలో తెలిపింది. ఆపారిశ్రామిక రంగంలో రాజకీయాల ప్రమేయం కూడా ఉన్నట్టు కనిపిస్తున్నదట.

ఘెరావ్ జరిగిన సంఘటనలుకూడా ఉన్నాయి. పనివేళల తరువాత ఘెరావ్ జరిగితే పోలీసుల సహాయం లభిస్తుందని ఆబృందం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ లో కార్మిక సంఘాలమధ్య వివాదాలు

కార్మిక సంఘాలమధ్య వివాదాలు తీవ్రస్థాయిలో ఉండడం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత.

మంత్రుల మదతులో కార్మికశాఖ అధికారులు తమలో చర్చలలో పాల్గొనడం తరచు జరిగే విషయమని యాజమాన్య వర్గాలవారు తెలిపారు

పారిశ్రామిక వివాదాలలో మంత్రుల జోక్యం విపరీతంగా ఉన్నదనిని ఫిర్యాదు వచ్చినట్టు అధ్యయన బృందం తెలిపింది

అదు సంవత్సరాల క్రితపు వివాదాలను కూడా పరిష్కర్తృత్వానికి వేదికు న్నారు. తోగడ నివేదించడానికి నిరాకరించిన వివాదాలను కూడా తిరగదోడి పరిష్కర్తృత్వానికి పంపుతున్నట్టు తెలిసి ది అయితే దానిని కార్మిక వ్యవహారాల శాఖ అధికారులు నిరాకరించారు. పారిశ్రామిక వివాదాలలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని తమ నలుకుబడి ఉపయోగిస్తున్నారనడానికి దృష్టాంతంగా ఆవిధంగా చెప్పారని అధ్యయన బృందం తెలిపింది

పారిశ్రామిక గా ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉన్నదని యజమానులు వ్యాఖ్యలు కలిగినవారరీకార్మిక సంఘాలు కావిస్తున్నాయి యజమానులు తరచుగా పోర్టులకు, సుప్రీమ్‌కోర్టులకు వెళ్ళాలని పారిశ్రామిక వివాదాలలో ఏమాత్రం కీడణలేని న్యాయవాదుల పంపాపై యజమానులు వ్యవహారిస్తున్నారని తేలిపింది. యజమానులు ఆ విధమైన వైఖరిని అవలంబించడం వల్ల ముఖాముఖి చర్చలకు అవకాశం లేకుండా పోయినదని తెలిసినట్టు అధ్యయన బృందం తన నివేదికలో పేర్కొన్నది.

మైసూర్

మైసూరు రాష్ట్రంలోని కార్మికులలో సుమారు 4 లక్షల మంది కార్మికవర్గ సంఘాలకు చెందినవారని, కార్మిక సంఘాల సంఖ్య అధికంగా ఉండడం అక్కడి సమస్యఅని అధ్యయన బృందం తెలిపింది

ప్రభుత్వరంగంలోని ఒక ఫ్యాక్టరీలో ఎనిమిదివరకూ కార్మిక సంఘాలు ఉన్నాయి. కొన్ని ప్రభుత్వ రంగసంస్థలలో నిర్వహణాధికారులే ఎక్కువ కార్మిక సంఘాల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్టు కొంతమంది కార్మికనాయకులు అభిప్రాయపడ్డారు.

మైసూరు రాష్ట్రంలోని కార్మిక సంఘాలతో పోలిస్తే యజమానుల సంఘాలు బలహీనంగా ఉన్నాయి. కార్మిక వ్యవహారాల శాఖలో సిబ్బంది ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమబద్ధంగా పనిచేయడం లేదని తరచుగా బదిలీలు చేస్తున్నట్టు తెలిసింది కొంతమంది కొన్ని నెలలే ఉద్యోగంలో ఉంటారట, ఆందోళన జరిపితే తప్ప ప్రభుత్వం కదలదని కూడా కొంతమంది ఆరోపిస్తారు. అయితే ప్రభుత్వాధికారులు దానిని ఖండించారు.

భారత యుద్ధనౌకలు దక్షిణాఫ్రికాతీరం చేరినట్టు వర్తమానం

కేప్‌టౌన్, జూన్, 23 (ఎ.ఎఫ్.పి)

భారతనౌకాదళానికి చెందిన పోర్టియట్ నిర్మిక అంతర్గామి ఒకటి దానికి కాపలాగా రెండుయుద్ధనౌకలూ దక్షిణాఫ్రికా తీరానికి కొంతదూరంలోకి వచ్చినట్టు ఇక్కడ రక్షణమంత్రిత్వశాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

జూన్ 5వ తేదీన దక్షిణాఫ్రికా పైమానికి దళానికి చెందిన ఒకవిమానం దక్షిణాఫ్రికా రేవుపట్టణం పోర్టెలిజబెత్‌కు 180 మైళ్ళ దూరంలో రెండు భారతీయ యుద్ధనౌకలు ఐ.ఎన్.ఎస్. ఉల్వార్ కనిపించినట్టు తెలియ జేసిది జూన్ 6-8 తారీఖు మధ్యలో కేప్‌టౌన్‌కి 50 మైళ్ళ దూరంలో రెండు భారతీయ యుద్ధనౌకలు కనిపించాయని "ఎస్.ఎ.ఎన్" "ప్రెసిడెంట్ పెట్రోరియస్" తెలియ జేసింది.

జూన్ 7,8 తేదీలలో "ఉల్వార్" మరొకసారి కనిపించినది ఐతే అది ఒక అలా తర్గామి వెంట పయనిస్తున్నది

ఈ అలా తర్గామి "ఎఫ్" రకానికి చెందినదని భావిస్తున్నారు.

మద్యోన్మాద నిరోధానికి నిష్పాక్షికమైన కృషి

రాష్ట్ర ప్రభుత్వానికి నగర కమ్యూనిస్టు నాయకుల సూచన

హైదరాబాద్ జూన్ 23

(ఎ. ఎన్. ఎస్)

మద్యోన్మాదాన్ని ఎదుర్కొనడానికి చర్యలు గైకొంటున్నప్పుడు పక్షపాతితో వ్యవహరించకూడదని నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె.యాస్. మహేంద్ర నేడు రాష్ట్ర ప్రభుత్వానికి హితవు చెప్పారు.

మద్యోన్మాదాన్ని రెచ్చగొట్టే వ్యాసాలు ప్రచురించరాదు కొన్ని ఉర్దూ పత్రికలపై రాష్ట్ర ప్రభుత్వం చర్య గైకొనబోతున్నట్టు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ మహేంద్ర పైవిధంగా అన్నారు.

వేరే ఒక మతం వారిపై చర్యలకు పూనుకొని మరొక మతం వారిని బుజ్జగించే ధోరణి మంచిదికాదని శ్రీ కె. యస్. మహేంద్ర నేడు ఇక్కడ జరిగిన పత్రికా ప్రకటనలో అన్నారు.

ఫీజు హెచ్చింపుపట్ల బొంబాయి కాలేజీల విద్యార్థుల నిరసన

బొంబాయి, జూన్ 23 (యు.ఎన్.ఐ)

నగరంలోని వివిధ కళాశాలలలో విద్యార్థులకు ప్రతినిధులైన సుమారు 200 మందలుకుంది నేడు కాలేజీ ఫీజు హెచ్చింపుపట్ల నిరసనగా కేక్కడ యూనివర్సిటీవద్ద ప్రదర్శన జరిపి రిజిస్ట్రారుకు నిరాకరణపత్రం సమర్పించారు.

ఇళ్లలో వాడకం తప్పించి, ఇతర అవసరాలకు ఇచ్చే విద్యుత్తు రేట్లు హెచ్చింపు

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి వ్యవహారాల బోర్డు ఉపసంఘం సిఫార్సు

బెంగళూరు, జూన్ 23

ఇళ్లలో దీపాలకు, పంకాలకు, ఇటువంటి ఇతర ఉపయోగాలకు వాడుకునే విద్యుచ్ఛక్తికి గాకుండా, వాణిజ్య పారిశ్రామికతదితర అవసరాలకునిచ్చేయబడే విద్యుచ్ఛక్తికి దేశమంతటా రేటు పెంచాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి వ్యవహారాలశాఖలోని ఉపసంఘం తన సూచనలతో కూడిన నివేదికలో సిఫార్సు చేసింది.

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాల ప్రతినిధులతో ఈ సంఘం ఐదు వందల్యాలాల క్రితం ఏర్పాటైనది

పైన పేర్కొన్న రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులు ప్రతినిధులు, బొంబాయిలోని టాటాగ్రూపుహైటెలా కంపెనీల ప్రతినిధులు ఇందులో ఉన్నారు.

ఆయారాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులు గతిన వ్యాఖ్యానాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలనివేదికలోని అంశాలను ఉపసంఘం రద్దుచేసినట్టు చినది.

కొద్ది నెలలో ఈనివేదికకు రుదిరూపమిచ్చి, అమలుజరిపే నిమిత్తం వివిధ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డులకు విద్యుచ్ఛక్తి విభాగానికి ఇతర సంస్థలకు వివరిస్తారు.

పారిశ్రామికవర్గం క్రిందకువచ్చే వినియోగదారులకంటె వ్యవసాయ వర్గం క్రిందకు వచ్చే వినియోగదారుల పట్ల విద్యుచ్ఛక్తి రేట్ల విషయంలో కొంత సానుభూతి పూర్వకవైఖరి చూపాలని ఉపసంఘం సూచించినది వ్యవసాయావసరాలకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తికి ఎంత వాడకం జరిగినా ఒకే పద్ధతిలో ఉండాలని మరో సిఫార్సు చేశారు.

తిరుచురాపల్లి రైల్వే షెడ్‌లో అగ్నిప్రమాదం

పాత రికార్డు దగ్ధం

తిరుచురాపల్లి జూన్ 23 (పి.టి.ఐ)

తిరుచురాపల్లి రైల్వేషెడ్‌లో నిన్న అగ్నిప్రమాదం సంభవించి విలువైనదిగా పాతరికార్డులు, పాతటిక్కెట్లు దగ్ధమైనాయి

కొన్నిగంటలలో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఆ ప్రమాదంలో 20వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేసారు.

నైరుతి ఆఫ్రికా విమోచనానికి అంతర్జాతీయ సేన

నైరుతి ఆఫ్రికా ప్రజా ఉద్యమనాయకుని సూచన

ట్యూనిస్, జూన్ 23 (ఎ.ఎఫ్.పి)

దక్షిణాఫ్రికా పరిపాలనను డి నైరుతి ఆఫ్రికాను విముక్తి చేయడానికి అంతర్జాతీయ సైన్యాన్ని పంపించాలని ఆ ప్రాంత ప్రజా ఉద్యమనాయకుడు శామ్యుల్ నేడు సూచించారు. సుజామో ప్రస్తుతం ట్యూనిషియాలో పర్యటన జరుపుతున్నారు.

దినేశ్ సింగ్ మాస్కో చేరిక

మాస్కో జూన్ 23 (పి.టి.ఐ)

భారత-సోవియట్ వాణిజ్య సంబంధాలపై చర్చలుజరిపేందుకై వాణిజ్యశాఖ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు ఇక్కడికి వచ్చారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు సోవియట్ విమానాల సేకరణతో సహా ఉభయదేశాల వాణిజ్యానికి సంబంధించిన వివాదాలను ఆయన చర్చిస్తారు.

క్వారీ ప్రమాదంలో నలుగురి మృతి

వారాణసి మీర్జాపూర్, (మధ్యప్రదేశ్) జూన్ 23 (పి.టి.ఐ)

లాల్‌బరా పోలీసుస్టేషన్ పరిధిలో నున్నపరిధిలోనిచ్చిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

పాఠశాలల అభివృద్ధికై సామాజిక సహకార పద్ధతుల ప్రదర్శనాన్ని ఇటీవల మద్రాసులో కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

పెరిగే బిడ్డలలో వచ్చే మార్పులు

1946లో జన్మించిన 5,000మంది బాలబాలికల పెరుగుదల వివరాలను బ్రిటిష్ వైద్య పరిశోధనల మండలి 21 సంవత్సరాలు తెలుసుకున్నది ఆ పరిశీలనలోని విశేషాలలో కొన్ని-

బ్రిటన్‌లో ఆరోగ్యం- శరీరావయవాల పెరుగుదల గురించి 1946లో ప్రారంభమయినది- అనంతర మార్పు మొదటివారంలో మధ్యతరగతి కుటుంబాలలో జన్మించిన శిశువులవివరాలనూ గ్రామీణ కుటుంబాలలో జన్మించిన శిశువులలో సాధ్యమైనంత ఒకవంతు వివరాలను సమీకరించారు. ఆ తరువాత 21 సంవత్సరాలూ ఈ బిడ్డల పెరుగుదల ఆరోగ్యాదిగా వివరాలను తెలుసుకున్నారు బ్రతికిఉన్నవారిలో మాటికి 90 మంది సంగతిని ఇప్పుడుకూడా తెలుసుకోగలిగారు

ఈ బిడ్డల తల్లిదండ్రులకు సంబంధించిన చాలా వివరాలు మామద ఉన్నవి. వారి తల్లిదండ్రుల విద్యార్హతలూ, వారుచేసే వృత్తి, వారి నివాసగృహాలూ, వారి ఎత్తు, బరువు వంటి వివరాలన్నీ మామద ఉన్నవి. వారి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు మామద ఉన్నవి. పాఠశాలలలో వారు ఎట్లా చదువుతున్నది తెలియజేసే వివరాలున్నవి

పొగ కారణంగా వాతావరణం ఎక్కువగా కలుషితమయ్యే పాంతాలలో జన్మించిన శిశువులకూ పరిశ్రమలలో జన్మించిన శిశువులకూ శ్వాసలో ఈలలూ ఎగుపరభాగానికి సంబంధించిన వ్యాధుల విషయంలో అనగా జలుబు వంటి వ్యాధుల విషయంలో తేడా కనిపించలేదు. అయితే దగ్గులవంటి శ్వాసకోశ వ్యాధులు వాతావరణం బాగా కలుషితమయిన ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నవి.

తెలివితేటలు

శరీరావయవాలు త్వరగా పరిణతి పొందిన బాలబాలికలు పరిణతులకంటే ఎక్కువ తెలివిగలవారుగా ఉన్నారని ఈ దత్తాంశాలలో తెలిసినది. అవయవాలు ఆలస్యంగా పరిణతి పొందిన బిడ్డలు ఆ తరువాత జీవితంలో తెలివితేటల విషయంలో కోలుకునే మార్పునయేమీ కనిపించలేదు.

ఎనిమిది సంవత్సరాలప్పుడు అనగా "పరిణతిపొందే వయస్సుకు" చాలా ముందు జరిపిన తొలి పరీక్షలలోకూడా శరీరావయవాలు త్వరగా పరిణతిచెందినవారు ఎక్కువ తెలివితేటలను ప్రదర్శించారు. ఆనిరల్ సర్టిఫికెట్ పరీక్షలలో కూడా యీ బిడ్డలు మిగతా వారికంటే మిన్నగా ఉన్నారు. అంతేకాదు ఒకే ఒక మినహాయింపుతో- ఈ రకం బిడ్డలు పాఠశాలల్లో ఎక్కువ సంవత్సరాలుంటారు, అయితే గ్రామర్ స్కూళ్ళల్లో చదివిన ఈ రకం గ్రామీణ పరిణతి బాలికలు మాత్రం ఆ పాఠశాలకు సంబంధించిన దుస్తులవంటి నిబంధనలు పరిపడక పాఠశాలల్లో చదువు త్వరగా పూర్తి చేస్తున్నారు-విరమించుకుంటున్నారు.

పరిమిత కుటుంబాలు

త్వరగా పరిణతిపొందే బాలబాలికల సంఖ్య చిన్న కుటుంబాలలో ఎక్కువగానూ ఎక్కువమంది బిడ్డలుండే పెద్ద కుటుంబాలలో తక్కువగానూ ఉంటున్నది. పరీక్షలలో బాలబాలికలు చూపించే తెలివితేటలకూ శరీరావయవాలు పరిణతి పొందే వయస్సుకూ సంబంధమేమీ లేదు. పరిణతి పొందే పద్ధతిలో ఆయాకుటుంబాలు బాల ప్రమాణంపై పాఠశాలల్లో ఆయాబిడ్డలు చూపించే తెలివితేటలు ఆధారపడి ఉంటవి.

పెద్ద పెద్ద కుటుంబాలలోనుంచి వచ్చే బిడ్డలకంటే, చిన్న కుటుంబాలలోనుంచి వచ్చే పిల్లలు ఎక్కువ తెలివిగలవారుగా ఉంటారన్న సంగతి తెలిసినదే.

